క్లుప్తంగా

బీఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా స్వాతి



కల్లెం స్వాతికి నియామకపత్రం అందజేస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట: బీఆర్ఎస్ మహిళా విభాగం యాదగిరిగుట్ట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కల్లెం స్వాతి నియామకమయ్యారు. సోమవారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు తాళ్లపల్లి నాగరాజు, ఆవుల మమత సాయి యాదవ్, యూత్ పట్టణ అధ్యక్షుడు ముక్కెర్ల సతీష్‌యాదవ్, ఆరె శివ గౌడ్ తదితరులున్నారు.

ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా శ్రీనివాస్‌రెడ్డి



నియామక పత్రం అందుకుంటున్న శ్రీనివాస్‌గౌడ్

మునుగోడు : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నారాయణపురం మండలం గుజ్జ గ్రామానికి చెందిన దోడ శ్రీనివాస్‌రెడ్డి నియమితులయ్యారు. సోమవారం శ్రీనివాస్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ నియామక పత్రం అందజేశారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నర్సింహ



నియామక పత్రాన్ని అందజేస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

సంస్థాన్ నారాయణపురం: బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన గనం నర్సింహను నియమిస్తూ సోమవారం ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ హక్కులు, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాజశేఖర్‌రెడ్డి

తుర్కపల్లి: యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని చిన్నలక్ష్మాపూర్ గ్రామానికి చెందిన కొత్త రాజశేఖర్‌రెడ్డిని నియమిస్తూ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేశ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్యలు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజేఖర్ రెడ్డి మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఎనగండ్ల సుధాకర్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ : మండల పరిధిలోని జైకేసారం గ్రామంలో సోమవారం బీజేపీ గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రుద్రగోని కిష్టయ్య, గౌరవ అధ్యక్షుడిగా మోటె నర్సింహ్మ, ఉపాధ్యక్షుడిగా తాటి శ్రీనివాస్, కార్యదర్శులుగా బండి మల్లేషం, పోలోజు లక్ష్మీనారాయణ, ప్రధానకార్యదర్శులుగా అలకుంట్ల రమేష్, ఆకారం శివ, ప్రచార కార్యదర్శులుగా కంచర్ల లింగస్వామి, పొడుగు శివకుమార్, సభ్యులుగా సల్వాది శ్రీను, ఎడ్ల గణేష్, బొడిగె శ్రవణ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనూరి వీరారెడ్డి, ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ముదిరాజ్ సంఘం కమిటీ..

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో సోమవారం ముదిరాజ్ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. బొబ్బిళ్ల శ్రీరాములు సమక్షంలో ఆ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అన్నెమోని గోవిందరాజు, గౌరవ అధ్యక్షుడిగా పల్సం రాములు, సలహాదారులుగా దేశగోని సత్యనారాయణ, పాశం వెంకయ్య, ఎలమోని శ్రీనివాస్, బొబ్బిళ్ల రాములు, బుంగపట్ల కృష్ణ, ఉపాధ్యక్షులుగా బొబ్బిళ్ల కాశేశ్వర్, గొడుగు శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అంతకు ముందు సంఘం మాజీ అధ్యక్షుడు అన్నెమోని రాములు సంతాప సభ నిర్వహించి నివాళులర్పించారు.

ఎన్నికల నిర్వహణపై శిక్షణ

చండూరు : ఈ నెల 30న జరగనున్న పోలింగ్‌పై ప్రతి అధికారికి అవగాహన ఉండాలని ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మరియ నిధికేతన్ పాఠశాలలో పీఓ, ఏపీఓలకు ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ముందుగా ఫారం 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంఈఓ గురువారావు, ట్రైనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కొనసాగిన నామినేషన్ల స్వీకరణ

- భువనగిరిలో ముగ్గురు, ఆలేరులో నలుగురు నామినేషన్లు దాఖలు

భువనగిరి : అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల నామినేషన్ల దాఖలు ప్రక్రియ సోమవారం కొనసాగింది. భువనగిరి శాసనసభ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు సోమవారం ముగ్గురు నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా నల్ల నరేందర్, స్వతంత్ర అభ్యర్థిగా పంజాల సురేష్, అలయెన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థిగా నీల నర్సింహ నామినేషన్లను ఆర్‌ఓ అమరేందర్‌కు అందజేశారు.

ఆలేరులో..

యాదగిరిగుట్ట: ఆలేరులో సోమవారం నలుగురు అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేసినట్లు ఆర్‌ఓ వీరారెడ్డి తెలిపారు. బహుజన ముక్తి పార్టీ తరఫున పెంట రమేష్, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ తరఫున శివకుమార్, స్వతంత్ర అభ్యర్థులుగా వైల శ్రీనివాస్‌రెడ్డి, గుజ్జుల రాంచంద్రారెడ్డిలు నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు.



భువనగిరి : నామినేషన్ పత్రాలను అందజేస్తున్న స్వతంత్ర అభ్యర్థి పంజాల సురేష్



నామినేషన్ పత్రాలను అందజేస్తున్న ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి నల్ల నరేందర్



యాదగిరిగుట్ట : నామినేషన్ పత్రాలను అందజేస్తున్న స్వతంత్ర అభ్యర్థి రాంచంద్రారెడ్డి



నామినేషన్ పత్రాన్ని అందజేస్తున్న బహుజన ముక్తి పార్టీ అభ్యర్థి పెంట రమేష్

అసమర్థ పాలనతో కుంటుపడిన అభివృద్ధి

- బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి

భువనగిరి రూరల్ : రాష్ట్రప్రభుత్వ అసమర్థ పాలనతో అభివృద్ధి కుంటుపడిందని భువనగిరి బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బస్వాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌కు కూతవేటు దూరంలో ఉన్న భువనగిరి నియోజకవర్గం అభివృద్ధిలో ఆమడదూరంలో ఉందన్నారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన పైళ్ల శేఖర్ రెడ్డి భువనగిరికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తేలకపోయారన్నారు. ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుతో పాటు ఆర్‌ఆర్ఆర్ భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరి అనిల్, కడారి వెంకటేష్, ఉడుత చంటిబాబు, దూసరి మహేష్, దుర్గపతి శ్రీను, శ్రీకాంత్, మచ్చ విష్ణు,మచ్చ శివకుమార్,పులి స్వామి, ఉడుత గణేష్,పులి ప్రదీప్, పులి సాయి బాబు, దుసరి గణేష్, ఇండ్ల మహేష్, రాసాల శివలింగయ్య, రాసాల వీరకుమార్, మాటూరి సాయి, ఉడుత భార్గవ్, అరుముళ్ళ ఆంజనేయులు, నరాల మల్లేష్, కావడి నూతన్, రాసాలా శ్రీకాంత్, మచ్చ రమేష్, రాసాల రామ్, రాసాల నవీన్, తుమ్మల భాను పాల్గొన్నారు.



భువనగిరిరూరల్ : ఓటు అభ్యర్థిస్తున్న బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి

భువనగిరిలో పార్టీ కార్యాలయం ప్రారంభం

భువనగిరి : జిల్లా కేంద్రంలో సోమవారం బీజేపీ కార్యాలయాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్ రావు, మాయ దశరథ పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలంతా బీఆర్ఎస్ వైపే

- భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి

బీబీనగర్: తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారని భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మహాదేవ్‌పురం, లక్ష్మీదేవిగూడెం, రుద్రవెల్లి, రాఘవాపురం, రహీమ్‌ఖాన్‌గూడెం, భట్టుగూడెం, చిన్నరావులపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌కు ఇతర పార్టీలు పోటీగా నిలబడే సత్తా లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలను తీసుకొచ్చిందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమితి మండల కో ఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరిరూరల్ : మండలంలోని నందనం, బస్వాపురం గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి కూతూరు మన్విత రెడ్డి సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కడమంచి ప్రభాకర్, ధనుంజయ్ గౌడ్, నోముల పరమేశ్వర రెడ్డి, మహేందర్ నాయక్, రమేష్, రాజేశ్వర్ రావు, పాండు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

- కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా నని భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ధర్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సుర్వి వెంకటేశ్‌గౌడ్, శివశంకర్ గౌడ్, కృష్ణ, హరిశంకర్, రాముత్యం, ఆమనగంటి వెంకటేశ్, మల్లేశ్ పలువురు నాయకులు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పడమటి భూపాల్‌రెడ్డి, విజయ పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : మండలంలోని ఎర్రంబెల్లి, గౌస్ నగర్, తుక్కాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని నమాత్ పల్లి గ్రామంలోని శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తంగెళ్లపల్లి రవికుమార్, రావి సురేందర్ రెడ్డి, యెల్లంల వెంకటేష్, పాక వెంకటేష్ యాదవ్, మైలారం వెంకటేష్, పుట్ట కృష్ణా తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిరూరల్ : ప్రచారం నిర్వహిస్తున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

వలిగొండ : మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన యువకులు, మహిళలు, వర్కట్‌పల్లి నుంచి వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల్ నర్సింహ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు సోమవారం కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, పబ్బు ఉపేందర్ బోస్, పాక మల్లేశం యాదవ్, సామ మోహన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, నరేష్ రెడ్డి, కొత్త వెంకటేశం, బొల్ల శ్రీనివాస్, కంకల కిష్టయ్య, వెంకన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు ప్రజా సమస్యలపై అవగాహన లేదు

భువనగిరిటౌన్ : ప్రజా సమస్యలపై కాంగ్రెస్, బీజేపీలకు అవగాహన లేదని భువనగిరి సీపీఎం అభ్యర్థి కొండమడుగు నర్సింహ అన్నారు. సోమవారం సీపీఎం కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో నియోజకవర్గంలో డ్రెయినేజీ, సీసీ రోడ్లు తప్పా చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. తనను గెలిపిస్తే బస్వాపురం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు, భువనగిరిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయిస్తానన్నారు. బస్వాపురం ప్రాజెక్టు పూర్తి చేసి సాగు నీరు, బునాదిగాని కాల్వ, ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి కాల్వ నిర్మాణ పనులు పూర్తి చేసి రైతులకు సాగు నీరందిస్తానన్నారు .

బీసీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

మోత్కూరు: హైదరాబాద్ ఎల్‌బీనగర్ స్టేడియంలో మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీసీల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు పోచం సోమయ్య కోరారు. సోమవారం ఆయన మోత్కూరులో మాట్లాడుతూ సభకు బీసీలు, మేధావులు, యువత, మహిళలు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని సీఎం చేస్తామని ప్రకటించడం హర్షనీయమన్నారు. సమావేశంలో బీజేపీ మున్సిపల్ శాఖ కార్యదర్శులు సజ్జనం మనోహర్, ఆరె శ్రీను, ఎడ్ల రాము, ముత్తినేని తిరుమలేష్, మత్స్యగిరి, జటంగి అశోక్, నల్ల మహేష్, పోల్కం శివ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలి

భువనగిరి రూరల్ : మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని కోరుతూ పలువురు రైతులు సోమవారం పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతులు శ్రీనివాస్, వై జంగయ్య, వెంకటేష్, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

ఆలేరురూరల్: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ తాటికాయల నరేందర్ డిమాండ్ చేశారు. ఈనెల 11 హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరగనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 70 లక్షలకు పైగా ఉన్న మాదిగలకు ఏ ఒక్క పార్టీ న్యాయపరంగా సీట్లు కేటాయించలేదన్నారు. వచ్చే శీతాకాల సమావేశంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల ఇన్‌చార్జ్ గూడెపు మధు, పట్టణ అధ్యక్షుడు జయరాజు, రాములు, నవీన్, రాజు, విజయ్, నాగరాజు, సందీప్, విజయ్, విష్ణు, పురుషోత్తం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

చౌటుప్పల్ : ఈ నెల 11న హైదరాబాద్‌లో నిర్వహించనున్న విశ్వరూప మహాసభ కరపత్రాన్ని సోమవారం మండల పరిధిలోని పంతంగిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అ ధ్యక్షుడు బోయ లింగస్వామి, శివకుమార్, ఆ నంద్, నిరంజన్, వంశీ, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

రామన్నపేట : మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో జెడ్పీటీసీ పున్న లక్ష్మిజగన్మోహన్, నార్మాక్స్ డైరెక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్‌రెడ్డి, సీనియర్ నాయకుడు మందడి రవీందర్‌రెడ్డి, నార్కట్‌పల్లి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతిలు కాంగ్రెస్ చేరారు. జినుకల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ పరిశీలకుడు ఫర్వేజ్, మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, పూజర్ల శంభయ్య, గంగుల క్రిష్టారెడ్డి, సర్పంచ్‌లు గోదాసు శిరీషపృథ్వీ, హరిరెడ్డి, కడమంచి సంధ్య, ఎంపీటీసీలు ఎండీ రెహాన్, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, మదూరి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



రామన్నపేట : కండువాలు కప్పుతున్న రాజగోపాల్‌రెడ్డి, వేముల వీరేశం

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామానికి చెందిన వార్డు మెంబర్ కంచర్ల అశ్విన్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు సోమవారం కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పబ్బు రాజుగౌడ్, రాజు, వార్డు మెంబర్లు దేప శ్యాంసుందర్, ఈడ్దుల విజయ్, గంగాధర గణేష్, రాజేష్, శేఖర్, శివ పాల్గొన్నారు.

వెరిట్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్ : అక్రమ మద్యాన్ని గుర్తించేందుకు వినియోగదారులు వెరిట్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేరిట్ యాప్ ద్వారా క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు.

పిడమర్తి రవికి తుంగతుర్తి టికెట్ కేటాయించాలి



మాట్లాడుతున్న జంగ చంద్రశేఖర్

మోత్కూరు: తెలంగాణ విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించిన పిడమర్తి రవికి తుంగతుర్తి టికెట్ కేటాయించాలని సోమవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఉద్యమ నాయకులు జంగ చంద్రశేఖర్, గడ్డం అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర సాధనకు ఎన్నో ఉద్యమాలు నిర్వహించిన నాయకుడు పిడమర్తి రవి అని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ తొలి చైర్మన్‌గా పని చేసిన అనుభవం ఉందన్నారు. కార్యక్రమంలో నవీన్‌చారి, నోముల సందీప్, తరుణ్, శివ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండోలో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న జీనియస్ హైస్కూల్ ప్రిన్సిపాల్ సుధాకర్

భువనగిరి: హైదరాబాద్‌లో ఈ నెల 5న జరిగిన తైక్వాండో పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇందులో 12 స్వర్ణ, 9 వెండి, 1 కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా సోమవారం భువనగిరి పట్టణంలోని మాంటిస్సోరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గుర్రం కృష్ణ మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో మీసాల పరమేశం, శివప్రసాద్, మల్లేశం గౌడ్, గుర్రం రాధ, విజయ, ధర్మ ఉపాధ్యాయులు తదితరులున్నారు.

జీనియస్ హైస్కూల్ విద్యార్థులకు అభినందనలు

తైక్వాండో పోటీల్లో స్థానిక జీనియస్ హైస్కూల్‌కు చెందిన ప్రభాత్ 60 కేజీలు, దీక్షత్ 49 కేజీల విభాగంలో బంగారు పతకాలు సాధించారు. వారికి సోమవారం పాఠశాల ప్రిన్సిపాల్ సుధాకర్ మెమొంటోలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఏఓ గోపగోని రవి, తైక్వాండో మాస్టర్ శ్రీకాంత్, పీఈటీలు చంద్రం, లావణ్య ఉన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

వలిగొండ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1987- 88 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం గురువులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జంగారెడ్డి, జూకంటి వెంకటేశం, గోద అచ్చయ్య, అనంతరెడ్డి, లక్ష్మయ్య, ఐలయ్య, నర్సింహ, మమత, శోభారాణి,స్వరూపా, ఇందిరా, రజీయా బేగం, మనోహర్ పాల్గొన్నారు.

త్రిపుర గవర్నర్‌ను కలిసిన బీజేపీ నాయకులు

వలిగొండ : త్రిపుర గవర్నర్ గా నియమితులైన నల్లు ఇంద్రసేనా రెడ్డి సోమవారం భువనగిరి వచ్చిన సందర్భంగా ఆయనను స్థానిక బీజేపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బచ్చు శ్రీనివాస్, దోగిపర్తి సంతోష్, మారోజు అనిల్ కుమార్,అమరెందర్, మల్లేష్ పాల్గొన్నారు.

విద్యుత్ వైర్లు తగిలి వరికోత యంత్రం దగ్ధం

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో సోమవారం సాయంత్రం విద్యుత్ వైర్లు తగిలి వరికోత యంత్రం దగ్ధమైంది. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దాసరి గిరిబాబుకు చెందిన వరికోత యంత్రం అదే గ్రామానికి చెందిన కోల చినముత్తయ్య వ్యవసాయభూమిలో వరి చేను కోస్తున్నాడు. ఈ క్రమంలో విద్యుత్ వైర్లు వరికోత యంత్రానికి తాకడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గ్రామస్తులు మంటలు ఆర్పడానికి ప్రయత్నించినా అదుపులోకి రాలేదు. వరికోత యంత్రం పూర్తిగా దగ్ధమైందని, సుమారు రూ. 20లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు పేర్కొన్నాడు.



దగ్ధమవుతున్న వరికోత యంత్రం

బీజేపీలో చేరిన పలువురు నాయకులు

ఆలేరురూరల్ : ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డుకు చెందిన సంగు భూపతితో పాటు పలువురు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు సోమవారం బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వస్తే పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, జహంగీర్, రాఘవేంద్ర, సుభాష్, మల్లయ్య, మహేష్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని కొత్తగూడెం, పల్లగట్టుతండా, పొర్లగడ్డతండాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు సోమవారం బీజేపీ రాష్ట్ర నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గూడూరు వెంకట్‌రెడ్డి, జవహర్, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సోమవారం చలమల్ల కృష్ణారెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. దేవలమ్మనాగారం గ్రామంలో సీనియర్ నాయకుడు వరకాంతం జంగారెడ్డి ఆధ్వర్యంలో, బ్లాక్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి సప్పిడి లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రాజిరెడ్డితో పాటు పలువురు నాయకులు బీజేపీలో చేరారు.

ఉచిత వైద్యశిబిరం

భువనగిరి రూరల్ : మండలంలోని మన్నేవారిపంపు గ్రామంలో సోమవారం మెడిసిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బోయిని పాండు, డాక్టర్లు ఇమ్రాన్, రంజిత, దస్తగిరి, స్రావిక, శ్రీకష్ణ, కుమారస్వామి, సత్యనారాయణ, శ్రావని పాల్గొన్నారు.

బీఫామ్ అందుకున్న బీర్ల అయిలయ్య



బీర్ల అయిలయ్యకు బీ ఫామ్ అందజేస్తున్న ఏఐసీసీ నాయకులు

యాదగిరిగుట్ట: కాంగ్రెస్ పార్టీ ఆలేరు అభ్యర్థిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య బీఫామ్ అందుకున్నారు. సోమవారం గాంధీ భవన్‌లో ఏఐసీసీ జనరల్ సెక్రటరీలు, పీసీ విశ్వనాథ్, రోహిత్ చౌదరి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి ఆయనకు బీఫామ్ అందజేశారు. అనంతరం బీర్ల అయిలయ్య భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

– మరొకరికి తీవ్ర గాయాలు

భువనగిరి క్రైం: బైక్ వెళ్తున్న ఇద్దరు యువకులు డివైడర్‌ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన భువనగిరి మండలం రాయగిరి పరిధిలో మాస్కుంట వద్ద సోమవారం జరిగింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదగిరిగుట్ట పట్టణంలోని గుండ్లపల్లి కాలనీకి చెందిన బండారి కనకరాజుయాదవ్(26), బీసీ కాలనీకి చెందిన కుసుసాల నాగరాజు సోమవారం బైక్‌పై భువనగిరి వైపు వెళ్తుండగా మార్గమధ్యలో రాయగిరి పరిధిలోని మాస్కుంట వద్ద డివైడర్‌ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో కనకరాజుయాదవ్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడు. బైక్‌పై వెనుక కూర్చున్న నాగరాజుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే క్షతగాత్రుడిని 108 వాహనంలో భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం నాగరాజును కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు భువనగిరి రూరల్ ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

ఆత్మకూరు(ఎం): రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన నాగం రంగారెడ్డికి సోమవారం కేహెచ్‌ఆర్ పౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్‌రెడ్డి రూ. 20వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సిరెడ్డి, శ్రీనువాస్, నర్సిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉర్సు ప్రారంభం



గంధం ఊరేగిస్తున్న మత పెద్దలు

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో గోరిలాబాయి శా హలం బాబా ఉర్సు సోమవారం ప్రారంభమైంది. ఊరేగింపుగా గంధాన్ని గో రిలా బాయి దర్గాకు తీసుకెళ్లారు. దర్గాలో దట్టి సమర్పించి, గంధం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ హజ్రత్, రహీంషరీఫ్, షేఫ్‌పరిద్, కైసర్, శాహిన్, ఫిరోజ్, జిలాని, కుందారపు యాదయ్య, జక్కడి చంద్రారెడ్డి, గిరి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

యాదగిరిగుట్ట: బొమ్మలరామారం మండలానికి చెందిన పలువురు సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ దీరావత్ శ్రీను, ఎంపీటీసీ మడిగే నర్సింహులు, మాజీ ఎంపీపీ ఎం.శంకర్, పీఏసీఎస్ చైర్మన్ గూదె బాల్‌నర్సయ్య, మోతీరాం, కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ గుంటి మధుసూధన్‌రెడ్డి, కర్ల కర్ణాకర్‌రెడ్డి, మదర్‌డైరీ డైరెక్టర్ గొల్లెపల్లి రాంరెడ్డి, నాయకులు సట్టు తిరుమలేష్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలో బీజేపీ నాయకుడు రామస్వామి యశ్వంత్‌రెడ్డి సోమవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలువర్తి యాదగిరి, ఉపసర్పంచ్ ఎం.కృష్ణ, మస్తాన్‌బాబు, లింగస్వామి, సత్యనారాయణ, పృథ్వీ, నర్సింహ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.